# ఏరు దాటిన అమ్మ



## గంటి రమాదేవి

పాలు తాగుతూ కళ్ళు పైకెత్తి చూశాడు బాబు. వెలుగులు చిమ్ముతున్న చందమామ. చందమామలో నల్లటి మచ్చ బాబుకు నచ్చలేదు. ఆ మచ్చను తుడిచెయ్యాలని చెయ్యి పైకెత్తి చందమామను తాకాడు. చల్లగా, మృదువుగా తాకింది బాబు చేతికి చందమామ. నల్లటి మచ్చ తుడవలేక పోయాడు. దూరంగా తప్పుకుంది చందమామ.

అమృతధారలాటి పాలు మత్తు కలిగిస్తున్నాయి. బాబు కళ్ళుమూతలు పడ్తున్నాయి. 'కెవ్వున' అరిచాడు బాబు. ఎవరో అగాధంలో తోసేస్తున్నట్టు భావన. దానితో భయం. నేనున్నానని ధైర్యం చెపుతూ చల్లని చెయ్యి బాబుని జోకొట్టింది... బాబు మెత్తని అరచేతిని ముద్దు పెట్టుకుంది, చందమామ. అమృతం కురిపించే ఆ చందమామ అమ్మ... పిడికెళ్ళలో బిగించిన చీరె వదిలించుకుని, బాబుని మరోసారి జోకొట్టింది అమ్మ.

* * *

'కాకి' అనమ్మా!

"ఆ... కి..."

"ఉ... పిల్లి..."

"ప్పిలి..."

"అమ్మ..."

"అమ్మ..."

గాలిలోకి ఎగరేసి ఎత్తుకుని ముద్దుపెట్టింది అమ్మ. ఆ క్షణం స్వర్గంలో వున్నట్టుంది బాబుకు.

అన్నం తినమంటే 'వద్ద'ని తల తిప్పుతూ పరుగుపెట్టాడు బాబు. వెనకాలే అమ్మ... అడ్డదిడ్డంగా పరుగు పెడుతూ వెనక్కు చూస్తూ బాబు పరుగుపెట్టాడు.

ఆయాసపడుతూ అంది అమ్మ.

'అల్లరి బాబు... మా కొంటె బాబు". బుగ్గ కందేలా ముద్దు పెట్టింది అమ్మ.

* * *

చెంబుతో గోరు వెచ్చటి నీళ్ళు మీద గుమ్మరించింది. ఉక్కిరి బిక్కిరయ్యాడు బాబు...

"ఆ... ఆ... "అమ్మా..."

"అయిపోయింది నాయనా. ఒక నిమిషం... తువాలుతో తుడిచేస్తా...".

పౌడరు రాసింది అమ్మ... కళ్ళకు కాటుక పెట్టింది... తల దువ్వి, పూలు పెట్టింది... మెత్తని తన చేతిని అమ్మ బుగ్గ మీద వేశాడు బాబు... బుగ్గన నల్ల చుక్క పెట్టింది అమ్మ... మృదువుగా బాబు చెంపలమీద ముద్దు పెట్టింది.

పాలు, పంచదార కలిపి అన్నం పెట్టింది... హాయిగా, మత్తుగా, అమ్మ వడిలో ఒరిగిపోయాడు బాబు.

* * *

నాలుగు రోజులయింది బాబు అమ్మను చూసి. వీధి బయట గదిలో పడుకోపెట్టారు. దగ్గరకు వెళ్ళనివ్వలేదు. 'అమ్మా'అని అరచి తండ్రిని వదలించుకుని అమ్మ దగ్గరకు పరుగెత్తాడు బాబు. బలహీనంగా కళ్ళెత్తి చూసింది అమ్మ. బాబును చూసిన అమ్మ కళ్ళు మెరిసాయి. చేతులెత్తి బాబును తాకపోయింది.

ఎవరో బాబును దూరంగా లాగేశారు. అమ్మకు ఏమయింది? ఎందుకలా పడుకుంది? లేచి తనని ఎత్తుకోదేం? గది బయట నిలబడిన అమ్మ. గది బయట నిలబడి చూస్తూ వుండి పోతున్నాడు బాబు. అమ్మ లేచి స్నానం చేయించాలి... తనతో పరుగులెత్తాలి.

కళ్ళెత్తి చూడలేదు అమ్మ. మగతగా పడివుంది.

**బాబు చెంపలమీద పౌడరు రాసింది అమ్మ...కళ్ళకు కాటుక పెట్టింది... తల దువ్వి, పూలు పెట్టింది... మెత్తని తన చేతిని అమ్మ బుగ్గమీద వేశాడు బాబు... బుగ్గన నల్ల చుక్క పెట్టింది అమ్మ... మృదువుగాముద్దు పెట్టింది.**

రోజూ ఉదయం డాక్టరు వస్తాడు అప్పుడే వస్తాడు నాన్న... ఆ తర్వాత రోజంతా ఎవరూ అమ్మ దగ్గరకు వెళ్ళరు.

గుమ్మం దగ్గరే బాబు నిద్ర పోతాడు. కలలో అమ్మ బాబును ఎత్తుకుంటుంది. నీళ్ళుపోస్తుంది... అన్నం పెడుతుంది. ముద్దు పెడుతుంది. నిద్రలో బాబు నవ్వుతూ వుంటాడు.

* * *

ఉలిక్కిపడి లేచాడు బాబు. అమ్మ పడుకున్న గదిలో కలకలం. చాలా మంది నిలబడి వున్నారు. నెమ్మదిగా ఏడుస్తున్నారు. దగ్గరగా వచ్చి చూసి, పెదవి విరిచి నిట్టూరుస్తూ వెళ్ళిపోతున్నారు.

"ఇంకా ఆలస్యం ఎందుకు? ఎదర ఏర్పాట్లు చూడండి."

"ప్రాణం వుంటేనే మనిషి... కట్టెను పడేయాలి..."

ఎవరి పనిలో వాళ్ళున్నారు. బాబుకు అంతా అయోమయంగా వుంది...

నలుగురు మనుషులు అమ్మను మోసుకొచ్చారు. వెల్లుగడ్డి కప్పిన పక్కమీద పడుకోబెట్టారు. "నారాయణ... నారాయణ" అంటూ నలుగురు ఒక్కసారి అమ్మను భుజాల కెత్తుకున్నారు.

గట్టిగా ఏడిచారు. చాకలి ఏనాది వాడి భార్య...

"మా అమ్మను ఎక్కడికి తీసుకెడుతున్నారు?

బాబు చాకలిని అడిగాడు. సమాధానం చెప్పకుండా దూరంగా పారిపోయాడు. చెట్టుకు ఆనుకుని భోరుమని ఏడుస్తున్నాడు.

"ఎందుకేడుస్తున్నాడు?"

ఏడుపు ముఖంతో అడిగిన బాబును సముదాయిస్తూ అంది ఏనాది భార్య "మీ అమ్మకి జ్వరం తగ్గలేదని పెద్ద డాక్టరు దగ్గరకు తీసుకువెడుతున్నారు..."

"అయితే నేను వెడతా..."

"తప్పు బాబూ!" అంది నోరు మూసేస్తూ...

"ఆయమ్మ ఎల్లిపోయింది. 'బాబు'కే కష్టం. తండ్రి చూడదు. నాయనమ్మా అంతే... ఇప్పటినుంచి ఎప్పటికి..."

బాబు తలమీద చెయ్యివేసి ఏనాది భార్య అంటూంటే ఆ మాటలు అర్థంకాని బాబు బిక్క మొహం పెట్టాడు.

ఇంటిలో ఎవరూలేరు. అమ్మను పెద్ద డాక్టరు దగ్గరకు తీసుకువెళ్ళారు... "నారాయణ... నారాయణ" అని అరుస్తూ...

"నేనూ వెడతా..." అనుకుని బాబు బయలుదేరాడు.

మైలుదూరం నడిచాక ఏటి వద్దు కనిపించింది... ఏటి వద్దున పెద్ద మంట... స్నానాలు చేస్తున్నారు...

తడి బట్టలతో తిరిగి వస్తున్న జనం 'బాబు'ను చూశారు.

"ఏరా, ఇక్కడున్నావ్?"

"అమ్మ దగ్గరకు వెడతా?"

"ఇంకెక్కడి అమ్మరా నాయానా!"

ఏరు దాటేసింది... అవతల గట్టునుందిరా పో ఇంటికెళ్ళిపో..."

బాబు ఇంటికి వెళ్ళలేదు. జనం ఒక్కొక్కరే వెళ్ళిపోయారు.

ఏరుదాటి వెళ్ళిపోయిందా అమ్మ... ఎప్పుడొస్తుంది!

గలగలమని ప్రవహించే నది... కనుమరుగవుతున్న సూర్యుడు ఎర్రబడ్డ ఆకాశం... గాలికి తలలూపుతున్న కొబ్బరి చెట్లు... గూళ్ళకుచేరుకుంటున్న పక్షులు, బాబు ప్రశ్నకు సమాధానం చెప్పలేదు.




నిశ్చలంగా ఏటవతలకు దృష్టినిలిపే వుంచాడు బాబు.

చీకటయిన తర్వాత లాంతరు పట్టుకుని వచ్చిన మనిషి.

"బాబూ! ఇక్కడున్నా వేం?" అని కంగారుగా అడిగితే! "అమ్మ కోసం... అన్నాడు బాబు.

"రేపు వస్తుంది... ఇవాలిటికి ఇంటికొచ్చేయ్..." అన్నాడా మనిషి.

* * *

మర్నాడు మళ్ళీ వచ్చాడు బాబు. అమ్మ ఏటివడ్డున కాలి బూడిదై పోయిందని వాడికి తెలియదు... రోజంతా ఎదురుచూస్తూ గడిపాడు.

ఏటి నీరు, చీకటిలో ఎక్కువదేంత వరకు చూసి "ఇవ్వాళ రాలేదు." అనుకుని ఇంటికెళ్ళాడు.

మూడోరోజు కాలిన బూడిద బుట్టలతో ఏట్లో కలుపుతూ వున్న తండ్రిని చూసి అనుకున్నాడు.

"ఈయనకు అమ్మ మీద ప్రేమలేదు. అమ్మ పెద్ద డాక్టరు దగ్గరుంటే ఈయనిక్కడే తన పనులు చేసుకుంటూ వున్నాడు". అని.

* * *

పదమూడో రోజు ఇంటికొచ్చేసరికి ఇల్లు సందడిగా వుంది. మామిడి తోరణాలు సన్నాయి, డోలు వాయిద్యాలు.

"బాబూ! మీ నాన్నకు పెళ్ళి..." బంధువులామె బాబుతోంది.

"పెళ్ళి... అంటే..."

"నీకు కొత్త అమ్మవస్తుంది..."

బాబు ఆలోచనలో పడ్డాడు. ఏరుదాటి పోయిన ఆ అమ్మ... చందమామ లాటి ఆ అమ్మ ముఖాన్ని మళ్ళీ చేత్తో తాకాలి... అన్నం పెడుతూంటే పారిపోవాలి...

అప్పుడు అమ్మ పరుగున వచ్చి ఎత్తుకుని ముద్దాడాలి...

చీకటిలో ఓ మూల కూర్చుని జరిగేదంతా చూస్తున్నాడు బాబు.

కొత్త అమ్మ దగ్గరగా వచ్చి బాబును చూసింది... రెండు క్షణాలాగి వెళ్ళిపోయింది. తండ్రి ఓ చూపు బాబుమీద విసిరి వెళ్ళిపోయాడు... బాబు నాయనమ్మ వాడి ఛాయకే రాలేదు.

## ఒకసారి ఏమయిందంటే

# ఆంధ్రభూమి వెల వెయ్యి రూపాయలు!

కమలహాసన్ ముఖ చిత్రంతో వెలువడిన (13 12 84) "ఆంధ్రభూమి" ఖరీదు రూ.1000/ అంటే ఆశ్చర్యంగా వుంది కదూ!

నేను "ఆంధ్రభూమి" కొనుక్కొని "బొకారో" రైలు ఎక్కి "టాటానగర్" మా వాళ్ళ ఇంటికి వెళ్దామనుకున్నాను. వెళ్ళిన రోజు సాయంత్రం నా అలవాటు ప్రకారం "ఆంధ్రభూమి" పత్రికని కేలండర్ వ లెమడచి పట్టుకుని మాకు తెలిసిన వాళ్ళ ఇంటికి, మా 'కజిన్'తో కలిసి బయలుదేరాను. ఎందుకంటే వాళ్ళకి రూ.1000/ ఇవ్వటానికి మా కజిన్ వాళ్ళు ఎంతో చెప్పారు. రూ.1000/ పట్టుకొన్న సాయంత్రం "జుత్తలై" ప్రాంతం నుండి వెళ్ళవద్దని, కారణం ఆ ప్రాంతమంతా విపరీతమైన దొంగతనాలు జరుగుతాయి. మొండి ధయిర్యంతో రూ.1000/ వున్న కవరు "ఆంధ్రభూమి"లో వుంచి, దాన్ని మడిచిపట్టుకొని, మా వాళ్ల ఇంటికి బయలుదేరాం. ఇద్దరి జేబుల్లో కేవలం రూ.10/ మాత్రమే వుంచుకున్నాము.

అంతలో అనుకోకుండా ఇద్దరు వ్యక్తులు 'సైకిళ్ళ' మీద వచ్చి మమ్మల్ని మర్యాదగా "జేబు'లో వున్న డబ్బంతా ఇవ్వమని 'కత్తి'తో బెదిరించారు. ఇంతలో ఒకడు సైకిలు దిగి మా జేబుల్లో వున్న రూ.10/ తీసుకున్నాడు, మొదటివాడు నాచేతిలో వున్న "ఆంధ్రభూమి" లాక్కొనే సరికి నాకు




కాళ్ళు చేతులు వణకనారంభించాయి. 'కాని వాళ్ళు "కమలహాసన్ వైపు ఒకసారి చూసి, మళ్ళీ పుస్తకాన్ని నా మీద పడేసి వెళ్ళిపోయారు. నా అదృష్టం కొద్దీ కవరు జారలేదు.

ఆ 'దొంగ వెధవలకి' కమలహాసన్ వున్న ఆంధ్రభూమి ఖరీదు రూ.1000/ అని తెలియనందుకు మాకు ఆ క్షణంలో ఎంతో ఆనందమైంది.

ఆ తర్వాత మా మద్దాంటికి జరిగిన సంగతి చెప్పి, "ఆంధ్రభూమి" ఖరీదు రూ.1000/ అని చెప్పాం. వాళ్ళు నిజంగా ఎంతో సంతోషించారు. ఇప్పటికీ ఆ సంచికను సంఘటనను నేను మర్చిపోలేను.

—టి.ఆర్. శ్రీనివాస్
(విశాఖపట్నం)

*

వెన్నెల రాత్రి... కొండంత దిగులుగా వుంది బాబుకు. ఏటి వద్దుకు వెళ్ళి కూర్చున్నాడు. గాలి వీస్తున్న రొద... ఏటి నీరు ప్రవహించే ధ్వని...

ఆశగా అవతల గట్టు వైపు చూస్తున్నాడు బాబు.

"అమ్మా... అమ్మా... ఈవైపు రా అమ్మా..."

మొదటిసారి అమ్మను పిలుస్తూ అరుస్తూ పిలిచాడు బాబు.

తనుకూర్చున్న చోటే తల్లి బూడిద అయిన సంగతి బాబుకు తెలియదు. ఇక ఎప్పటికీ అమ్మరాదని... రాలేని చోటుకు వెళ్ళిందని వాడికి తెలియదు.

అక్కడే పడి నిద్రపోయాడు. మంటలో బూడిదైన, అమ్మ ఆఖరి మజిలీ కూడా వల్లగావుంది బాబుకు.

* * *

మర్నాడు బాబు అమ్మమ్మ వూరునుంచి వచ్చింది... గుండెలు బాదుకుంటూ ఏడిచింది.

"ఆఖరి చూపు లేకుండా చేశావా నాయనా! ఎవరో చెబితే తెలిసి పరుగెత్తుకొచ్చాను."

ఆమె ప్రశ్నకు తండ్రి సమాధానం చెప్పలేదు.

"అయ్యో! తల్లీ! నీ బతుకు అర్ధాంతరంగా ముగిసిపోయిందా?" గొంతు పగిలేలా ఆ ముసలావిడ ఏడుస్తూంటే, చిరాగ్గా అంది, నానమ్మ, "శుభమా అని పెళ్ళి ఇంట్లో ఏడుపులేమిటమ్మా! దాని ఆయుషులేదు అది వచ్చింది..."

నిర్ఘాంతపోయిన ఆమె కొన్ని నిమిషాల వరకు తేరుకోలేదు తర్వాత శాంతంగా అంది.

"అవునమ్మా! నాదే పొరబాటు, పెద్ద ముండని... కలకాలం బతికే దాన్ని కాదు... ఎండిన ఈ ఆకు ఎప్పుడు రాలుతుందో! పచ్చగా నిలవాల్సిన చెట్టే... మోడిమసయిపోయింది. దాని ఖర్మ కాలిపోయిందమ్మా... పెళ్ళి ఇల్లు...

"శుభమా" అన్న పెళ్ళి ఇంట్లో, దాని సంగతెందుకు?"

అని కళ్ళు తుడుచుకుని బాబుసు ఎత్తుకుంది ఆయాసపడుతూ... బాబు దిగిపోయాడు.

"విన్నెవరు చూస్తార్రా ఇక్కడ!... నా తల్లి పోవడంతో ఆ బంధం తెగిపోయింది... ఎన్నాళ్ళయింది రా నువ్వు స్నానం చేసి..."

అమ్మమ్మను చూసి బాబు కళ్ళనీళ్ళు తిరిగాయి. అమ్మ ఏరుదాటిన తర్వాత ఎవరూ తన కింత ఆదరణ చూపలేదు.

ప్రయాణమవుతూ, ఆ వృద్ధురాలు బాబు తండ్రితో అంది.

"అమ్మాయి పోయింది... బాబుకు అమ్మ దూరమైంది. నువ్వా ఇంకో ఇంటి వాడవయ్యావు... ఆ అమ్మ బాబుకు అమ్మకాలేదు... పసివెధవని నే తీసుకువెడతాను..."

బాబులమ్మమ్మతో వెడుతూ వుంటే ఎవరూ మాట్లాడలేదు...

ఆఖరి ప్రయత్నంగా బాబు మరోసారి ఏటిగట్టుకెళ్ళి చూశాడు. అవతల గట్టునుంచి అమ్మ వస్తే...

తూలుతూ నడుస్తున్న అమ్మమ్మకు చేయి ఆసరా ఇచ్చి నడిపించుకుంటూ ఆ వూరి పొలిమేర దాటాడు బాబు.

* * *

రోజులు గడిచి పోతున్నాయి. బాబు వూరు మరచిపోయాడు. తండ్రిని మరచిపోయాడు. నాయనమ్మను మరచి పోయాడు. ఏటి వద్దు, ఆవలి తీరం, మసగ మసగ్గా కనుపించే పడవలు, దాంట్లో మనుషులు మరచిపోలేదు.

ఎప్పుడో ఏరుదాటిన అమ్మమళ్ళీ వస్తుంది... తన కోసం అక్కడ చూస్తుంది... అక్కడ లేనని తెలిసి పరుగు పరుగున వస్తుంది...

తలుపు చప్పుడు కోసం, ఎన్నో రాత్రులు మెలకువతో వున్నాడు బాబు...

నిరాశపడలేదు బాబు...

ఎదురు చూస్తూనే వున్నాడు.

* * *

ఆరో ప్రాణంలా పెంచిన అమ్మమ్మ బాబు పద్దెనిమిదో ఏట మంచం పట్టింది.

"బాబూ! ఇన్నాళ్ళూ నీ కోసం ఈ పంజరాన్ని అంటి పెట్టుకుని వుంది ఈ ప్రాణం... ఇక వుండదురా... నిన్నో ఇంటి వాడ్ని చేసి నీ బాధ్యత ఆ పిల్లకి అప్పచెప్పి..."

ఆయాస పడుతూ ఆగింది ఆమె.



### లా తెలుసు?

టూరిస్టులకు ఓ శిధిలాన్ని చూపిస్తూ "ఇది రెండు వేల సంవత్సరాల క్రితం నాటిది" అన్నాడు గైడ్.

"కాదు! రెండు వేలమూడేళ్ళ క్రితం నాటిది!" అంటూ గైడ్ మాటల్ని ఖండించాడు ఓ టూరిస్ట్.

"అంత ఖచ్చితంగా మీ కెలా తెలుసు?" కోపంగా అడిగాడు గైడ్.

"మూడేళ్ళ క్రితం నేనొచ్చినపుడు రెండు వేల సంవత్సరాల క్రితం నాటిదని మీరే చెప్పారు"

అన్నాడు టూరిస్టు.

—జోకర్ (హైదరాబాద్)

"ప్రక్కవూళ్ళో సంబంధం మాట్లాడాను. నువ్వు నీ స్నేహితులతో కలిసి పిల్లను మాసి... రా..." అంది.

* * *

బాబు పిల్లను మాడడానికి వెళ్ళాడు. మధ్యవర్తి, వూరి మొదట్లో కనపడి పెళ్ళి వారింటికి తీసుకువెళ్ళాడు. బాబును ఆ ప్రశ్నలు, ఈ ప్రశ్నలు వేశాడు...

పెళ్ళి వారు బాబుకు ఘనంగా మర్యాద చేశారు. మూడు రకాల స్వీట్సు, మిక్చర్లు కూల్ డ్రింక్స్...

"బాబూ! పిల్లని తీసుకురమ్మంటావా?"

తలాడించాడు బాబు.

సిరిచాప మీాద కూర్చోబెట్టారు పెళ్ళి కూతుర్ని... పట్టు చీరెల్లో నిండుగా వుంది.

కళ్ళెత్తి బాబును మాసింది ఆమె.

హఠాత్తుగా అంచుల్లేని అగాధాల్లోకి పడుతున్నట్టు కళ్ళముందు వేల మెరుపులు మెరిసినట్టు సూర్య చంద్రులిద్దరూ ఒకేసారి ఉదయించినట్టు అనిపించింది బాబుకు.

నిస్సత్తువ ఆవరించింది బాబుకు. బాబు పరిస్థితి మాసి చిరునవ్వు నవ్వాడు మధ్యవర్తి.

బాబును, స్నేహితుడ్ని సాగనంపి వచ్చి, పెళ్ళివారితో అన్నాడు మధ్యవర్తి.

"ఈ సంబంధం ఖాయమండి... అమ్మాయిని మాడగానే 'జిల్ల'యి పోయాడు కుర్రాడు.

* * *

బాబు చుట్టూ కూర్చున్నారు అయిదారు మంది... బాబు స్నేహితులు ఇద్దరు పెళ్ళికుదిర్చిన మధ్యవర్తి... బాబు అమ్మమ్మ ఓపిగ్గా లేచి మంచం మీాద కూర్చుని వుంది.

"వీడితో చిక్కొచ్చిందండీ... ఏదీ చెప్పడు" బాబు స్నేహితుడు కోపంగా అన్నాడు.

"బాబూ! నీ మనస్సులో విషయం చెప్పు నాయనా! అవతల వాళ్ళు కంగారు పడుతున్నారు. మనం ఏదో ఒకటి చెబితే వాళ్ళ ఏర్పాట్లు వాళ్ళు చేసుకుంటారు..."

పెళ్ళి పెద్ద అభ్యర్థిస్తున్నాడు.

"నాయనా! అమ్మాయి నచ్చకపోతే లేదని చెప్పు... ఇది కాకపోతే ఇంకోటి..." బాబు అమ్మమ్మ అంది.

అయోమయంగా మాసాడు బాబు. "ఇలా లాభం లేదండీ... ఎటూ తేల్చడు..." విసుక్కుంటూ అన్నాడు బాబు మరో స్నేహితుడు.

బాబుకు మతి మతిలో లేదు పెళ్ళి కూతుర్ని మాసిన తర్వాత. మధ్యవర్తి హెచ్చరించాడు.

"నాయనా! ఆఖరిసారి అడుగుతున్నాను... పిల్ల నచ్చిందా? లేదా?"

బాబు తలవూపి అన్నాడు.

"నిజానికి ఆ పిల్ల లేకుండా నేను జీవించలేను... నా జీవితం ఆ పిల్లతో ముడిపడివుంది... నా అయిదు ప్రాణాలు ఆ అమ్మాయే..."

"హమ్మయ్యా! చంపావుకదయ్యా! ఈ ముక్క ముందే చెప్పొచ్చు కదా! గంట నుంచి రంపపుకోత కోశావుకదా నాయనా!... ... శుభం... మరి ముహూర్తాలు ఎప్పుడు పెట్టించమంటావ్?" మధ్యవర్తి అడిగాడు. బాబు స్నేహితులు బరువు తీరినట్టుగా నిట్టూర్చారు... తేలిగ్గా వూపిరి తీసుకుంది బాబు అమ్మమ్మ.

"వద్దు... వద్దు... ముహూర్తాలొద్దు. పెళ్ళొద్దు... ఆ పిల్లతో పెళ్ళొద్దు... వద్దు..."

ముఖం చేతుల్లో పెట్టుకుని అన్నాడు బాబు!

"ఓహోహో... బాగుందే యవ్వారం... తమాషాగా వుందా? ఆ పిల్ల ప్రాణం అంటావ్? లేకపోతే బ్రతకనంటావ్! ముహూర్తాలంటే వద్దంటావ్? పిల్లలాటనుకున్నావా? పెళ్ళంటే?... ఈ విషయం తెలిసిందంటే పెళ్ళివాళ్ళు. ఓయ్... నీ డొక్కా, నా డొక్కా చింపి తాషామరపా వాయించేస్తారు... ఇన్ని పెళ్ళిళ్ళు చేయించాను గాని దేముడా, నీలాటి పెళ్ళి కొడుకుని ఎక్కడా మాడలేదు... ప్రభువా? మరి ఏం చేసి చావమంటావు నన్ను... పెళ్ళి వారింటికి వెళ్ళి ఏం అఘోరించను?

మధ్యవర్తి మండిపడుతూ అని లేచి వెళ్ళిపోయాడు. ఆ తర్వాత బాబు స్నేహితులు చెప్పి మాశారు... పొరుగునున్న పెద్ద మనుషుల చేత చెప్పించారు.

విసుగెత్తి అందరూ వెళ్ళిపోయారు. వెళ్ళిపోతూ అన్నారు.

"ముసలమ్మా? నీ మనవడికి పిచ్చెక్కింది..."

* * *

ఆ రోజునుంచి బాబు వంటరి వాడై పోయాడు. స్నేహితులు రావడం మానేశారు. సంబంధం తప్పిపోయింది.

పది రోజుల తర్వాత తెలిసింది ఆ పిల్లకు మరో సంబంధం కుదిరినట్టు... అది తెలిసినప్పటి నుంచి మరీ దిగులెక్కువైంది బాబుకి. పని గట్టుకుని ఆ పెళ్ళికి వెళ్ళాడు బాబు. ఆ విషయం తెలిసి బాబు అమ్మమ్మ బాధపడింది.

"బాబూ! ఇవాళో, రేపో లావుంది నా పరిస్థితి... ఎందుకిలా చేశావో చెప్పరా!" అంది కళ్ళ నీళ్ళు పెట్టుకుని.

"అమ్మమ్మ! నీ కెలా చెప్పను..." గొంతు దాటి మాట రావడంలేదు బాబుకు.

"ఆ అమ్మాయిని మాసిన క్షణంలో నాకేదో అయింది... ఏరు దాటిపోయి తిరిగిరాని అమ్మ కనుపించింది. చందమామలో మచ్చను తొలగించాలని పొలుతాగే వయసులో నే మాసిన మా అమ్మ ముఖం కనిపించింది. ఆమె కావాలి... భార్యగా... కాదు... అమ్మగా... అది వీలవుతుందా?

ఏరు దాటిన అమ్మ తిరిగి వస్తుందా?"

గొంతుకు గుండె అడ్డుపడి బాబు మనసులో ఆ మాటలు బయటకు రాలేదు... *

### ప్రవర్తన

